# అనువైన ఊరు

ఎం.ఎస్. వెంకటేశ్వర రావు

ఒక గురువుగారు తన శిష్యుణ్ణి వెంటబెట్టుకుని ఊరూరు తిరుగుతున్నారు. ఎక్కడ ఆశ్రమం నెలకొల్పు...

... మరో ఊరు చేరుకున్నారు.

...వు తెల్లవారుఝామున ఒక శక్తి ...ంటి ముంగిటకు వస్తుందని... ఏ ...మ్మానికి పసుపు, కుంకుమ బొట్టు ...ో ఆ ఇంటికి హాని కలుగ చేస్తుందని ...ంగా ప్రచారం చేసిరా" అని ...గారు శిష్యుడికి చెప్పారు.

...ప్రతి ఊళ్ళోను మీరిలాగే చెప్పి ...టున్నారు... ఎందుకండి నన్నిలా హైరానా పెడ్తారు?" అన్నాడు ...త్తిపోయిన శిష్యుడు.

...గారు మాట్లాడక... ముందు నేను ...ట్టు చేసిరా" అని ఆగ్రహంగా ... గురువుగారు.

చేసేదిలేక తలదించుకుని గురువుగారు చెప్పినట్లుగా ప్రచారం చెయ్యడానికి వెళ్ళిపోయాడు శిష్యుడు.

ఆ మర్నాడు తెల్లవారుఝామున




గురువుగారు శిష్యుణ్ణి "ఊళ్ళోకి వెళ్ళి అన్ని గుమ్మాలు చూసిరా" అని చెప్పారు.

"చూడ్డానికేముంటుంది! అన్ని ఊళ్ళల్లోను ఉన్నట్లే ఏవో కొన్ని గుమ్మాలకు పసుపు, కుంకుం బొట్లు — మిగతా గుమ్మాలకు ఏ బొట్టూ లేకుండానూ వుంటుంది. ఈ మాత్రం దానికి నా కాళ్ళరిగేలా తిప్పడమెందుకు చెప్పండి" అన్నాడు శిష్యుడు.

"చెప్పిన పని చెయ్యకుండా ఎదురు జవాబులు చెప్పడం ఎక్కువైపోతోంది — ఇలా అయితే నిన్నేం చేస్తానో చూడు" అని శిష్యుని పీక పుచ్చుకున్నారు.

"గురూగారు — గురూగారు — వస్తానండి — మీరు చెప్పినట్లే చేసి కొస్తా" అని ప్రాధేయపడ్డాడు శిష్యుడు.

శిష్యుడు వీథి వీథి కాళ్ళరిగేలా తిరిగాడు.

ప్రతి వీథి గుమ్మానికి పసుపు, కుంకుమ బొట్టూ వుండడం చూసి దిగ్భ్రాంతి చెందాడు.

నడవలేక నడుస్తూ రొప్పుకుంటూ వచ్చి "గురూగారు! మహాశ్చర్యకరమైన విషయం! పసుపు, కుంకుమ బొట్టూ లేని వీథి గుమ్మం ఒక్కటి కూడా లేదంటే నమ్మండి" అన్నాడు.

గురువుగారు పొంగిపోయారు.

"అయితే మనం ఈ ఊళ్ళోనే ఆశ్రమం ఏర్పాటు చేసుకుందాం" అన్నారు మహదానందంగా.

శిష్యుడు తెల్లబోయాడు.

"పసుపు, కుంకుమ బొట్లకి, మనం ఆశ్రమం నిర్మించుకోడానికి సంబంధం ఏమిటండి?" అని అడిగాడు శిష్యుడు తికమకపడుతూ.

"ఉంది — ఈ ఊరి వారందరికీ మూఢ నమ్మకాలు గాఢంగా వున్నాయని, వీరంతా చాలా పిరికి వాళ్ళని రూఢీ అయిపోయింది... ఇంతకంటె మనకు అనువైన ఊరు మరొకటి దొరకదు. మన ఆటలు సాగాలంటే మనం ఇక్కడే తిష్ట వేయాలి" అన్నారు గురువుగారు.

"అదా విషయం! గురూగారు ప్రజల నాడి భలే కనిపెట్టారే! హ్హ హ్హ హ్హ" అని నవ్వుకున్నాడు శిష్యుడు వంకర్లు పోతూ. ●


